తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఫిబ్రవరి 21, 2025 | సంపుటి-1 సంచిక-71 పేజీలు - 10
The Largest Readers Local Digital




# పట్టభద్రుల చూపు హరికృష్ణ వైపు !

**విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్న విశ్లేషకులు**

- ఇప్పటికే లక్షన్నర మంది పట్టభద్రుల ఓటర్లను కలిసినట్లు సమాచారం
- విస్తృతంగా సోషల్ మీడియా వినియోగం
- మద్దతు తెలుపుతున్నదళిత, బీసీ సంఘాలు

ప్రచారంలో దూసుకుపోతున్న హరికృష్ణ టీం సభ్యులు



కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పట్టభద్రులు ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకుంటూ తన ప్రచారాన్ని, సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నప్పటికీ ప్రచారంలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా నిర్వహిస్తున్నారు.

3

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించాలి

- ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయలేరు
- జిల్లా కలెక్టర్ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదించాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతి

5

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 4.50 కోట్ల విలువైన పల్లాడియం కార్బన్ స్వాధీనం
- పోలీసుల అదుపులో ఆరుగురు నిందితులు

2

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష




సిరి
పుణ్యం కోసం వస్తే రోగాలపాలు!

# చికెన్ సెంటర్లపై కొరడా!

- ఇష్టారీతిగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- ఏడుపాయల జాతరలో ఇబ్బందులు కలిగించొద్దు
- సెంటర్ల యజమానులపై ఈవో ఆగ్రహం
- సిరి పత్రిక కృషిని అభినందించిన భక్తులు

సిరి ఎఫెక్ట్

**పాపన్నపేట, ఫిబ్రవరి 20 (సిరిన్యూస్):** పవిత్ర పుణ్య క్షేత్రమైన ఏడుపా యల వనదు ర్గామాత ఆలయ పరిసరాల్లో నిర్వహిస్తున్న చికెన్ సెంటర్ల యజమా నులపై ఆలయ ఈవో చంద్రశేఖర్ కొరడా ఝుళిపించారు. ఈనెల 17న సిరి దినప త్రికలో పుణ్యం క్సం వస్తే రోగాలపాలు... ఏడుపాయల్లో చికెన్ సెంటర్ల ఇ ష్టారాజ్యం.. అనే శీర్షికన ప్రచురితమైన కథ నానికి స్పందించిన ఈవో చంద్రశేఖర్ చికెన్ సెంటర్ల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడుపాయల్లో ఇష్టారీతిగా చికెన్ సెంటర్లను నడిపిస్తూ వ్యర్థాలను విచ్చలవిడిగా పారవేయడం... మురికి నీటిని రోడ్లపైకి వదలడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడమే కాకుండా తీవ్రమైన దుర్గంధం వ్యాప్తి చెందుతున్న విషయాన్ని సిరి వెలుగు లోకి తీసుకువచ్చింది. ఈ విషయంలో ఈవో చంద్రశేఖర్ సీరియస్‌గా స్పందించి గురువారం చికెన్ సెంటర్ల నిర్వాహ కులతో సమావేశం నిర్వహించి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్ వ్యర్థాలను ఇష్టారీతిగా పారవేస్తే సెంటర్లను మూసివేయిస్తామని హెచ్చరించారు. రోడ్లపై కోళ్ళకు సంబంధించిన జాలీలు తీసివేయాలని, చికెన్ కడిగిన నీటిని రోడ్లపై పారబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో సిరి దినపత్రిక చూపిన చొరవకు పలువురు భక్తులు అభినందనలు తెలిపారు.



ఏడుపాయల్లో..

# ముందస్తు మద్యం నిల్వలు?

- జాతర రోజే వైన్స్ దుకాణాలు బంద్
- రాత్రి వేళల్లో బెల్టు షాపులకు పంపిణీ
- ఎన్నికల కోడ్ ఉన్నా యథేచ్ఛగా రవాణా
- జాతరలో బెల్ట్ తీస్తారా? విందులు చేస్తారా?
- గతంలో అమాయకులపైనే దాడులు
- జిల్లా కలెక్టర్ దృష్టిసారించి కళ్లెం వేస్తారా?

4



అబ్కారీ, పోలీస్ నిఘాలో మద్యం అమ్మకాలు

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ జాతరైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం మహాశివరాత్రి జాతరలో మద్యం ఏరులై పారనుంది. ఇందుకు మద్యం దుకాణదారులు ముందస్తుగానే మద్యం నిల్వలను ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి లక్షల మంది భక్తులు తరలివస్తారు. ఇదే అదునుగా భావించి కొంతమంది మద్యం బెల్ట్ షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తుంటారు. జాతర రోజు వైన్స్ దుకాణాలు బంద్ ఉన్నా.. బెల్ట్ షాపులకు మద్యం తరలించి యథేచ్ఛగా అమ్మకాలు సాగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.. గతంలో అమాయకులపైనే దాడులు నిర్వహించిన అబ్కారీ అధికారులు.. ఈసారి కొరడా ఝులిపిస్తారా.. లేక వ్యాపారులకు అమ్ముడుపోతారో వేచి చూడాల్సిందే.

(పాపన్నపేట-సిరిన్యూస్)

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి..



రామాయంపేట ఫిబ్రవరి 20 (సిరి న్యూస్) లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పొట్టినోళ్ల నర్సింలు (55) అనే వ్యక్తి గురువారం వారి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కు మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి స్పృహ తప్పి పడిపోయాడని కుటుంబీకులు తెలిపారు.వెంటనే రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుమారుడు కొడుకు పొట్టినోళ్ల కనకరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.



## గురక కోసం చికిత్సకు వెళితే
# ప్రాణం తీశారు



సంగారెడ్డి, ఫిబ్రవరి 20 సిరి న్యూస్: ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి గురక వస్తుందని ఆసుపత్రిలో చూపించుకుంటే నయమవుతుందని కుటుంబ సభ్యులు, బంధువులు తెలపడంతో గురకకు చికిత్స తీసుకునేందుకు ఆసుపత్రికి వస్తే ఆపరేషన్ చేసి ఆయన ప్రాణం తీశారు. బంధువుల కథనం ప్రకారం కొండాపూర్ మండలం గారకుర్తి గ్రామానికి చెందిన వెల్లూరి శ్రీనివాస్ తరచూ గురక సమస్య వస్తుండంతో చికిత్స తీసుకుంటే తగ్గుతుందని కుటుంబ సభ్యులు తెలపడంతో సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి బుధవారం మధ్యాహ్నం వచ్చారు.ఆయనను పరీక్షించిన సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు ముక్కులో బోను పెరిగింది ఆపరేషన్ చేస్తే తగ్గుతుందని తెలిపారు. ఇంత చిన్న విషయానికి ఆపరేషన్ చేయడమెందుకని కుటుంబ సభ్యులు వైద్యులకు తెలపగా లేదు ఆపరేషన్ చేస్తే గురక సమస్య తగ్గుతుందని భరోసా కల్పించారు. కాగా ఆసుపత్రి వైద్యులు బుధవారం ముక్కులో బోనుకు ఆపరేషన్ చేశారు. అయితే రాత్రి 2.00 గంటలకు శ్రీనివాస్ చనిపోయారని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా చనిపోతాడని ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రశ్నించగా పేషంట్ కు గుండెపోటు వచ్చిందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా చనిపోతారని బంధువులు ఆరోపించారు. మధ్యాహ్నం జాయినైతే రాత్రి 2 గంటలకు చనిపోయాడని ఆసుపత్రి యాజమాన్యం తెలుపడంతో ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా చనిపోతారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు.

### గురక సమస్య ఉందని వస్తే ప్రాణాలు తీశారు..

రాత్రి పడుకునే సమయంలో తరచూ గురక సమస్య వస్తుందని కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటే తగ్గిపోతుందని శ్రీనివాస్ కు తెలపడంతో గురక సమస్యనే కదా చూపించుకుంటే తగ్గిపోతుందని నమ్మి సంగారెడ్డిలోని పద్మావతి ఆసుపత్రికి వెళ్లారు. ముక్కులో బోను పెరిగింది ఆపరేషన్ చేస్తే తగ్గుతుందని కుటుంబ సభ్యులను నమ్మించి శ్రీనివాస్ కు ఆపరేషన్ చేసిన వైద్యులు శ్రీనివాస్ నిండు ప్రాణం తీశారు. సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం వల్లే రోగుల ప్రాణాలు పోతున్నాయి. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ప్రాణాలు తీసిన పద్మావతి ఆసుపత్రి పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.





## అంతరాష్ట్ర దొంగల
# ముఠా అరెస్టు

### రూ. 4.50 కోట్ల విలువైన పల్లాడియం కార్బన్ స్వాధీనం

సంగారెడ్డి, ఫిబ్రవరి 20 సిరి న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా ఫార్మా కంపెనీలలో పల్లాడియం కార్బన్ దొంగతనానికి పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను సంగారెడ్డి జిల్లా పోలీసులు, సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట, సీసీఎస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో సుమారు రూ. 4.50కోట్ల విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం చేసుకున్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన సదాశివపేట పోలీసు స్టేషన్ పరిధిలో యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్-3 కంపెనీలో జరిగిన పల్లాడియం కార్బన్ దొంగతనం గురించి ఆ కంపెనీ సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ మజ్జి సూరప్పల నాయుడు ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. దీనిపై సదాశివపేట పోలీసులు, సీసీఎస్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నూతన సాంకేతికత, టెక్నికల్ ఇన్వర్మేషన్ ఆధారంగా ఈనెల 19వ తేదీన మద్దికుంట చౌరస్తాలో ఆరుగురు నేరస్తులను పట్టుకొని, వారి వద్ద నుండి 96 కిలోల పల్లాడియం కార్బన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులు అంతరాష్ట్ర ముఠాగా ఏర్పడి వివిధ ఫార్మాకంపెనీలలో దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. నిందితుడు అల్లం సాంబశివుడు వివిధ ఫార్మా కంపెనీల్లో పని చేయడంతో పల్లాడియం కార్బన్ విలువ తెలిసిందని ఎస్పీ తెలిపారు.

### ముఠాగా ఏర్పడి దొంగతనాలు..

అల్లం సాంబశివుడు, ప్రసాద్ సాహెల్ షిటోలే, ఆదిత్య అంకుష్, తమ్మ ముక్కంటి రెడ్డి, మట్టా కుటుంబరావు, గుమ్మడి శ్రీనివాస్ రావుతో పాటు పరారీలో ఉన్న మరి కొందరితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. అల్లం సాంబ శివుడు గతంలో పూణేలో ఫార్మా కంపెనీలో పనిచేసే సమయంలో ప్రసాద్, అమోల్ జగ్దే (రాజు)తో పరిచయం ఏర్పడింది. దాంతో పల్లాడియం కార్బన్ ను దొంగతనం చేసి తీసుకురావాలని కోరాడు. అనంతరం పూణేలో పని మానేసి హైదరాబాద్ వచ్చి పల్లాడియం కార్బన్ లభించే ఫార్మా కంపెనీల గురించి ఆరా తీశాడు. కంపెనీలలో పని చేసే స్టోర్ సిబ్బందికి డబ్బులు ఆశ చూపి సమాచారం సేకరించి ప్రసాద్ లేదా అమోల్ జాగ దే టీంకు తెలిపేవాడు. 2023లో నేరస్తుడు సాంబశివుడు అమోల్ జాగడే అతని గ్యాంగ్ సభ్యులు గుమ్మడిదల పోలీసు స్టేషన్, బొంతపల్లిలో గల న్యూల్యాండ్ కంపెనీలో సుమారు 35 కేజీల పల్లాడియం కార్బన్ దొంగతనం చేశారని, 2024 నవంబర్ లో అమోల్ జాగడే @రాజు గ్యాంగ్ బొల్లారంలో గల రాంప్యాక్స్ కంపెనీలో సుమారు 8 కిలోలు, 2024 డిసెంబర్ లో ప్రసాద్, అతని గ్యాంగ్ సభ్యులు బీదర్ లోని సాయి లైఫ్ సైన్సెస్ లో సుమారు 15 నుండి 17 కిలోలు దొంగతనం చేశారని తెలిపారు. ఆదే విధంగా 20రోజుల క్రితం సాంబశివుడు సదాశివపేట పోలీసు స్టేషన్ పరిధిలోని యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్-3 గురించి తెలుసుకొని అతని ప్రణాళిక ప్రకారం ఈ కంపెనీకి వచ్చి స్టోర్ మేనేజర్ ముక్కంటి రెడ్డిని కలిసి అతనికి డబ్బుల ఆశ చూపి మెటీరియల్ పూర్తి వివరాలు తెలుసుకొని ప్రసాద్ కు చెప్పాడు. 8వ తేదీన రాత్రి ప్రసాద్, అతని గ్యాంగ్ సభ్యులు ఏ-2 to ఏ-8 కంపెనీ నుండి సుమారు 120 కిలోలు పల్లాడియం కార్బన్ దొంగిలించినట్లు విచారణలో తేలింది. దీని విలువ మొత్తం సుమారు రూ.4.5 కోట్లు ఉంటుందని వివరించారు.ఈ కేసు ఛేదనలో కృషి చేసిన సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్, ఇన్స్పెక్టర్ పి.రాము నాయుడు , ఎస్ఐ శ్రీకాంత్, కొండాపూర్ ఎస్ఐ హరి శంకర్ గౌడ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, సదాశివపేట సీఐ మహేష్ గౌడ్, సీసీఎస్ సీఐ వి.శివకుమార్, పి. రాము నాయుడు, సీసీఎస్ ఎస్ఐ కె.శ్రీకాంత్, సదాశివపేట సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ గణపతి రావు, వెంకటేశం, అమానుల్లా, హోంగార్డు వీరేశం, సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రెక్య, కానిస్టేబుళ్లు మతీన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ పాల్గొన్నారు.

## కోనాపూర్ వ్యవసాయ కమిటీ
# మాజీ అధ్యక్షుడిపై విచారణ

### ఎంక్వయిరీ ఆఫీసర్ అంజయ్య ఆధ్వర్యంలో నాలు గురోజుల పాటు విచారణ

రామాయంపేట ఫిబ్రవరి 20 (సిరి న్యూస్) రామాయంపేట మండల పరిధిలోని కోనాపురం వ్యవసాయ సొసైటీలో గతం లో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి భర్త సొసైటీ సభ్యుడు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పై రెండు కోట్ల సొసైటీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెల్లడంతో పాటు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ కూడా జరిపిన సరియైన న్యాయం జరగలేదని మాజీ సొసైటీ సభ్యులు ఆరోపిస్తూ ఫిర్యాదులు చేయడంతో ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ విచారణ మొదలుపెట్టిందని సమాచారం. ఇందులో భాగంగానే సంగారెడ్డి విచారణ కార్యాలయం నుండి అంజయ్య ఎంక్వయిరీ ఆఫీసర్ ను ఎంపిక చేయడం జరిగింది. అంజయ్య ఒక ప్రకటన చేస్తూ గతంలో జరిగిన ఆరోపణలు,అవినీతిపై ప్రత్యేక దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేటి నుంచి మాజీ సభ్యులు ప్రస్తుత సభ్యుల నుండి విచారణ చేయడం 22న సొసైటీ కోనాపూర్ పెట్రోల్ బంక్ ఉద్యోగుల ద్వారా సమాచారం తెలుసుకోవడం 23న మాజీ సొసైటీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి. మరియు సిపిఓ సొసైటీ గోపాల్ రెడ్డిలతో కూడా సమాచారం తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సమాచారం ఉదాంతమంతా ఎంక్వయిరీ కమిషనర్ కు 25వ తేదీన అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.



# పట్టభద్రుల చూపు హరికృష్ణ వైపు !

## విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్న విశ్లేషకులు

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పట్టభద్రులు ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకుంటూ తన ప్రచారాన్ని, సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నప్పటికీ ప్రచారంలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా నిర్వహిస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- ఇప్పటికే లక్షన్నర మంది పట్టభద్రుల ఓటర్లను కలిసినట్లు సమాచారం
- విస్తృతంగా సోషల్ మీడియా వినియోగం
- మద్ధతు తెలుపుతున్నద ళిత, బీసీ సంఘాలు

ప్రచారంలో దూసుకుపోతున్న హరికృష్ణ టీం సభ్యులు




### బీసీకార్డు పనిచేసే అవకాశం..

ప్రసన్న హరికృష్ణకు బీసీకార్డు కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. బీసీ గణనపై తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజు ఏదో అంశం తెరమీదుకు వస్తుంది. ఈ అంశం ప్రతి ఒక్కరి నోళ్లలో నానుతుంది. ఈనేపథ్యంలోనే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయి. దానికితోడు ప్రసన్న హరికృష్ణ బీసీ కావడంతో ఆయనకు ఇది కలిసొచ్చే అంశంలా కనిపిస్తోంది. దానికితోడు ఇప్పటికే దళిత, బీసీ సంఘాలు హరికృష్ణకు మద్ధతు తెలుపుతూ ప్రెస్‌మీట్లు, ప్రచారం నిర్వహిస్తున్నారు.

### హరికృష్ణ తరుపున విస్తృత ప్రచారం..

ప్రసన్న హరికృష్ణ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆయన ఓ టీంను ఏర్పాటు చేసుకున్నారు. అంతేగాకుండా ఆయన అభిమానులు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. హరికృష్ణ టీం సభ్యులు ఇప్పటికే కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలో దాదాపుగా 15 జిల్లాలు 42 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే వారి టీం దాదాపు లక్షన్నరమంది పట్టభద్రులను కలవడం విశేషం. అంతేగాకుండా సోషల్ మీడియాను కూడా ప్రచారానికి విస్తృతంగా వాడుకుంటున్నారు. అంతేగాకుండా మార్నింగ్ వాకర్స్ దగ్గరకు వెళ్లడం, కూడళ్లలో కరప్రతాలు పంచడం లాంటి పనులు చేస్తూ హరికృష్ణ గెలుపుకోసం శక్తివంచన లేకుండా పని చేస్తున్నారు.

### హరికృష్ణవైపే పట్టభద్రుల మొగ్గు..

తెలంగాణ రాష్ట్రం వచ్చినా నిరుద్యోగ సమస్యలు అలాగే ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతున్నారు. లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పేసి కేవలం 12000 ఉద్యోగాలే ఇప్పటివరకు నింపడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి ఇబ్బందుల గురి చేశారు. అలాగే ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని పట్టభద్రులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని పట్టభద్రుల ఓట్లను రాబట్టేందుకు హరికృష్ణ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తాను 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించి, అలాగే ఒక లెక్చరర్ గా పని చేసినటువంటి ప్రసన్న హరికృష్ణకి నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మేధావి. యూనివర్శిటీలలో చదువుకున్నటువంటి వ్యక్తి కావడంతో తనను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరపున తమ వాణిని వినిపించి సమస్యల పరిష్కారానికి పోరాడుతానని హరికృష్ణ హామీనిస్తున్నారు.




విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా బరిలో

విద్యతో వ్యాపారం చేస్తున్న కొందరికి గుణపాఠం చెప్పాలని, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కలత చెందిన విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణ తన గొంతుకను చట్టసభల్లో వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉండటంతోపాటు 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.







- జాతర రోజే వైన్స్ దుకాణాలు బంద్
- రాత్రి వేళల్లో బెల్టు షాపులకు పంపిణీ
- ఎన్నికల కోడ్ ఉన్నా యథేచ్ఛగా రవాణా
- జాతరలో బెల్ట్ తీస్తారా? విందులు చేస్తారా..?
- అబ్కారీ, పోలీస్ నిఘాలో మద్యం అమ్మకాలు
- గతంలో అమాయకులపైనే దాడులు
- జిల్లా కలెక్టర్ దృష్టిసారించి కళ్లెం వేస్తారా ?

## ఏడుపాయల్లో..

# ముందస్తు మద్యం నిల్వలు?

**(పాపన్నపేట - సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ జాతరైన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత ఆలయం మహాశివరాత్రి జాతరలో మద్యం ఏరులై పారనుంది. ఇందుకు మద్యం దుకాణదారులు ముందస్తుగానే మద్యం నిల్వలను ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి లక్షల మంది భక్తులు తరలివస్తారు. ఏడుపాయలలో జరిగే మహాశివ రాత్రి ఉత్సవాలకు భక్తులు తిలకించడానికి కుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో కలసి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారిని వివిధ రూపాలలో మొక్కులు చెల్లించుకొని అనంతరం ఏడుపాయల పరిసర ప్రాంతాలలో చెట్లు, బండరాల మధ్య నివాస యోగాలుగా ఏర్పరచుకొని మొక్కులలో భాగంగా మేకలు, నాటు కోళ్లు అమ్మవారికి బలి ఇచ్చి కుటుంబ సమేతంగా వన భోజనాలు చేసి జాతర ఉత్సవాలను తిలకిస్తారు. లక్షల్లో జాతరకు తరలి వచ్చే భక్తులను చూసి ఇదే అదునుగా భావించి కొంతమంది మద్యం బెల్ట్ షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు విక్రయిస్తుంటారు. మద్యం సేవించిన మద్యం ప్రియులు మద్యం మత్తులో కొంతమంది జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులపై, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.


### మద్యం కట్టడి చేస్తారా ?

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా మూడు రోజులపాటు జరిగే ఉత్సవ కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తారు. ఏడుపాయలలో మద్యం విక్రయాలు విక్రయించకుండా మద్యం విక్రయదారులపై నిఘా పెట్టి ఏడుపాయలకు వచ్చే రహదారుల్లో మద్యం సరఫరా కాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తారు. ఏడుపాయలలో దూర ప్రాంతాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు తాగడానికి తెచ్చుకున్న మద్యం బాటిళ్ళను పట్టుకొని కేసులు నమోదు చేసి విధులు సక్రమంగా నిర్వహించామని ఎక్సైజ్, పోలీసు అధికారులు ముద్ర వేసుకుంటారు.



### ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా మద్యం సరఫరా..

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ దర్జాగా ఏడుపాయలలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులకు రాత్రి వేళలో ముందస్తుగా లక్షల రూపాయల మద్యాన్ని వైన్స్ దుకాణదారులు సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 25, 26న ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ పెడుతున్న దృష్ట్యా జాతరకు ముందస్తుగానే మద్యం నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు సమాచారం. రాత్రి వేళల్లో మద్యం సరఫరా సాగుతున్నాఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



### జాతరలో ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో విందు

మండలంలో అనుమతులు లేని కల్లు దుకాణాలు, వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ శాఖ అధికారులను కలుపుకొని స్థానికంగా ఉంటే కొంతమంది లీడర్లకు, కొందరు మీడియా ప్రతినిధులకు విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ఇందుకు అయ్యే ఖర్చును మద్యం వ్యాపారులు భరిస్తారు. ఈ విందులో సంబంధిత శాఖల ఉన్నతాధికారులను కూడా ఆహ్వానించడం జరుగుతుంది. ఇదంతా మద్యం వ్యాపారులకు అనుకూలంగా ఉండేందుకు ఆబ్కారీ నేతృత్వంలో విందు నిర్వహించడం గమనార్హం. దీంతో మద్యం వ్యాపారుల జోరుకు అడ్డుకట్ట వేయకుండా జాతరకు వచ్చే భక్తులు తెచ్చుకున్న మద్యం బాటిళ్ళను పట్టుకొని తమ నిజాయితీని నిరూపించుకునేందుకు ఆబ్కారీ శాఖ నానా తంటాలు పడడం విశేషం.





### వైన్స్ యజమానులు చెప్పిందే వేదం..

వైన్స్ షాపు నిర్వాహకులు ఇష్టానుసారంగా ఏడుపాయలలో ఉన్న కిరాణా దుకాణాలలో మద్యం విక్రయాలు విక్రయించేలా అన్ని తామే చూసుకుంటామని, బెల్ట్ షాప్ నిర్వాహకులకు పూర్తి సహకారం అందిస్తున్నారని సమాచారం. పొడ్చన్ పల్లి తాండ వైన్స్ షాప్ యజమానులు తమ వైన్స్ కు సంబంధించిన మద్యం అమ్మాలని హుకుం జారీ చేసినట్లు తెలిసింది. వేరే వైన్స్ మద్యం విక్రయిస్తే పొడ్చన్పల్లి తండా వైన్స్ షాప్ నిర్వాహకులు మరీ దగ్గరుండి బెల్ట్ షాప్ నిర్వాహకుల పేర్లు, లొకేషన్ పంపి అబ్కారీ శాఖ అధికారులతో కేసులు నమోదు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలావుండగా ఎన్నికల కోడ్ ను పాటిస్తారా లేక జాతర ఉత్సవాలలో విచ్లవ◌ిడిగా మద్యం విక్రయించేందుకు సహకరిస్తారా అనేది తేలాల్సి ఉంది. జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి పెట్టి జాతర ఉత్సవాలకు మద్యం విక్రయాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్యారానగర్‌లో జీహెచ్ఎంసీ పెట్టనున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయడం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచించాలని, ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయాలని చూస్తే ప్రజలు మరింత తిరగబడతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేకే భవన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి గుమ్మడిదల, నల్లవల్లి, ప్యారానగర్ ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

-సంగారెడ్డి, ( సిరి న్యూస్ )




# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి

## సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించాలి

- ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయలేరు
- జిల్లా కలెక్టర్ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదించాలి
- చెత్త పోసేందుకు ప్రత్యామ్నాయాలు వెతకండి
- ప్యారానగర్‌లో చెత్త పోస్తామంటే ప్రజలు ఒప్పుకోరు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతి



### ప్రభుత్వం ప్రజల పక్షాన నిర్ణయం తీసుకోవాలి..

ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నందున అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల పక్షాన నిర్ణయం తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ఏకపక్షంగా డంపింగ్ యార్డ్ పెట్టాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. గుమ్మడిదల ప్రాంతమంతా పచ్చటి పాడి పంటలతో కళకళలాడుతదని, నిత్యం కూరగాయలు, ఇతర పంటలు హైదరాబాద్‌కు సరఫరా అవుతాయన్నారు. ప్యారానగర్‌కు ఒక పక్క పచ్చటి అడవులు, మరో పక్క ఎయిర్‌ఫోర్స్ ఉన్నాయనే విషయాల్ని సైతం అధికారులు విస్మరించి గుడ్డిగా చెత్త డంపింగ్ యార్డ్ పెట్టాలని నిర్ణయాలు తీసుకోవడం అనాలోచిత చర్య అన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని 17 గ్రామాలకు చెందిన 40 వేల మంది ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజలంతా రోడ్లెక్కి వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం సరైంది కాదన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని కోరుతూ ప్రజలు పోరాడుతున్నందున వాస్తవ పరిస్థితుల్ని గమనించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిన భాద్యత జిల్లా కలెక్టర్‌పై ఉన్నదన్నారు. గుమ్మడిదల మండలమంతటా పోలీస్ బలగాల్ని మోహరించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం ఏమి టని ప్రశ్నించారు. నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే ప్రజలు మరింత చైతన్యంతో తిరగబడతారని స్పష్టం చేశారు. తక్షణమే పోలీస్ పికెట్‌ను ఎత్తివేసి పోలీసుల్ని వెనక్కు రప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్నంలో పోగయ్యే లక్షలాది మెట్రిక్ టన్నుల చెత్తను పోసేందుకు పచ్చటి అడవులు, పాడి పంటలు పండే పొలాలు, ప్రజలు జీవించే గ్రామాల మధ్య కాకుండా జనజీవనముండే ప్రాంతాల్లో కాకుండా దూరపు కొండల్లో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్యారానగర్‌నల్లవల్లిలో డంపింగ్ యార్డ్ పెడితే ఆ ప్రాంతమంతా కాలుష్య కోరల్లో చిక్కి ప్రజలు జీవించే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల జిన్నారం, బొంతపల్లి,పటాన్‌చెరు ప్రాంతమంతా పరిసరాలు, పర్యావరణం దెబ్బతినడం వల్ల అక్కడ ప్రజలు జీవించలేకపోతున్నారన్నారు. డంపింగ్ యార్డ్ పెట్టి పచ్చగా ఉన్న గుమ్మడిదల ప్రాంతాన్ని చెత్త కుంపటి చేయొద్దని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు 16 రోజులుగా ఆందోళనలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. అందుకే కలెక్టరేట్ ఎదుట ధర్నా, ర్యాలీ చేశామన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమాన్ని ఇందిరాపార్క్ వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారులు ఆలోచించి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, ఆ పోరాటంలో సీపీఐ(ఎం) ముందు భాగాన నిలుస్తుందని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, ఏజేసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ పెడితే గుమ్మడిదల మండలంలోని 17 గ్రామాలు పడావుపడిపోతాయని ఇవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు, నిర్బంధాలకు భయపడేది లేదని, ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శాంతియుత పద్దతుల్లో 16 రోజులుగా పోరాటా న్ని కొనసాగిస్తున్నామని, గ్రామాల్లోంచి ప్రజల్ని బయటికి రాకుండా పోలీస్‌లు నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. తమ న్యాయమైన పోరాటం విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎఓకు వినతి పత్రం ప్యారానగర్‌నల్లవల్లి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ధర్నా అనంతరం కలెక్టరేట్ ఎఓ పరమేశంకు వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల ప్రాంతంలో తక్షణమే పోలీస్ పికెట్‌ను ఎత్తివేయాలని, ప్యారానగర్ భూముల్ని సర్వే చేయాలని, డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని కోరుతు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడుతూ మా ప్రాణాలు పోయినా ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను పెట్టనీయబోమని స్పష్టం చేశారు. తమ భూముల్ని సర్వే చేయాలని కోరారు . ప్యారానగర్‌లో ప్రభుత్వ భూములే లేవని, అలాంటప్పుడు డంపింగ్ యార్డ్‌కు 152 ఎకరాల్ని ఎలా కేటాయించా లని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, ప్రవీణ్‌కుమార్, పాండురంగారెడ్డి, అశోక్, రమేష్ గౌడ్, జేఏసీ నాయకులు కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ శంకరయ్య, , సురేష్, మల్లేశ్, శ్రీనివాస్, ఉదరు, అంజేయులు, పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ మాకొద్దు

- రిలే దీక్షలో వర్తక సంఘం సభ్యులు

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 20 సిరి న్యూస్ :** వద్దు.. వద్దు.. ఈ డంపింగ్ యార్డ్ మాకొద్దు అంటూ అంటూ నినాదాలతో గ్రామాలు మారుమోగుతున్నాయి. మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు నల్లవల్లి కొత్తపల్లి బొంతపల్లి గ్రామాలలో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 16వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలం నుండి జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్ళినారు.

### రిలే దీక్షలో వర్తక సంఘం సభ్యులు..

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా గుమ్మడిదల వర్తక సంఘం సభ్యులు గురువారం పాల్గొన్నారు వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ నేతృత్వంలో అన్ని రకాల దుకాణాలు బందు పాటించి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

### సంగారెడ్డి ధర్నాకు తరలి వెళ్లిన గ్రామస్తులు..

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు మద్దతుగా గుమ్మడిదల మండల ప్రజలు భారీగా తరలి వెళ్ళినాడు. ఉదయం నుండి నల్లవల్లి కొత్తపల్లి గుమ్మడిదల గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డ్ ను పచ్చని అటవీ ప్రాంతం నుండి ఎత్తివేసి మా గ్రామాల ప్రజలను రక్షించాలి అంటూ ధర్నా కార్యక్రమానికి బయలుదేరినారు.



# స్వధార్ హోంను సందర్శించిన జిల్లా జడ్జి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ ):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జి.భవానీ చంద్ర ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గురువారం బీరంగూడ నందు గల స్వధార్ హోమ్ ని సందర్శించడం జరిగింది.ఈ స్వధర్ హోమ్ నందు ఆపదలో ఉన్న,ఎలాంటి సామాజిక, ఆర్థిక మద్దతు లేని మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్య చికిత్స, సంరక్షణ యొక్క ప్రాథమిక అవసరాలు తీరుస్తారన్నారు. మైనర్ బాలికలు కేసులలో ఉన్నా వారికి ఆశ్రయం ఈ స్వధార్ హోమ్ నందు ఉన్నందున వారికి తిండి, ఆశ్రయం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.ఈ

# వసతిగృహములో విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్న సిబ్బంది



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 (సిరి న్యూస్ ):** కంగ్టిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహంలో దారుణం చోటుచేసుకుంది. విద్యార్థులతో వసతి గృహ సిబ్బంది వెట్టిచాకిరిచేయిస్తున్నారు. ఉదయం అల్పాహారాన్ని హాస్టల్ సిబ్బంది స్వయంగా విద్యార్థులతో తయారు చేయించారు.చదువు కోసం వసతిగృహంలో నివాసం ఉంటే తమతో పని చేయిస్తున్నారని విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




# విద్యార్థులతో పని చేయించడంపై కలెక్టర్ సీరియస్

**నారాయణఖేడ్ ఆర్డీవోను విచారణకు ఆదేశించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ ):** కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో పని చేయించిన ఘటనపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించారు.విద్యార్థులతో పనిచేయిస్తున్న సిబ్బందిపై కలెక్టర్ క్రాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులతో పని చేయించిన ఘటనకు సంబంధించి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి ని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ గురువారం కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులతో వసతి గృహంలో పని చేయించడంపై ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేసి, పూర్తి నివేదిక కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆర్ డి ఓ తెలిపారు.

# అక్రమ ఇసుక నిల్వకేంద్రాలపై పోలీసుల దాడులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా కంది మండల పరిధిలోని బ్యాతోల్ గ్రామ శివారులో గల నక్కవాగులో గురువారం బ్యాతోల్ తండాకు చెందిన వ్యక్తులు అక్రమంగా ఇసుక నిల్వ కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా ఇసుక తయారు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసినట్లు సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు.నక్క వాగు వద్ద నిబంధనల విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీ చేసి రెండు ట్రాక్టర్లు, ఒక హిటాచి వాహనం, మూడు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసే దర్యాప్తు జరుపుకున్నట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నాకు తోడ్పడుతున్న వ్యక్తులు పారిపోయారని అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు.

# ఎల్ఆర్ఎస్‌పై అప్పుడు ఒక్కమాట..

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ ) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫ్రీ ఎల్ ఆర్ ఎస్ అని ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు ఎల్ ఆర్ ఎస్ ఫీజు కట్టాలని ప్రభుత్వం చెబుతుంది...?మార్చి 31 లోపు కడితే 25 శాతం రిబేట్ అవుతుందని చెప్పడం జనాలను మోసం చేసినట్లు అవుతుంది. కాం గ్రెస్ పాలన అర్థం కాకా ప్రజలు అయోమ యంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఒక మాట అధికార పక్షంలో ఉన్నపుడు ఒక మాట మా ట్లాడుతున్నారు. ఆరు హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరే కతక మొదలైంది.ప్రజల వ్యతిరేకత దృష్టిలో ఉంచుకొనే లోకల్ బాడీ ఎన్నికలను నిర్వహిం చడం లేదు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

# శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన



**అందోల్, ఫిబ్రవరి 20 సిరి న్యూస్** పోతిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన శ్రీ మంజునాథ స్వామి శివాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ పి.నారాయణ, మాజీ ఎంపీపీ జోగు బాలయ్య, చేనేత సహకార సంఘం ఛైర్మెన్ వర్కల అశోక్, మాజీ సర్పంచులు లింగా గౌడ్, సంగమేశ్వర్, కాళిదాస్ గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం రాం, లక్ష్మణ్, దుర్గేశ్, భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి 1.08 కోటి రుద్రాక్షలతో మహా శివలింగం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ ) :** ఈనెల 26వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా 1.08 కోటి రుద్రాక్షలతో మహా శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. సంగారెడ్డి మండలం ఫసల్వాది లోని ఆశ్రమంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శివలింగం 18.50 అడుగుల ఉంటుందని పేర్కొన్నారు 23వ తేదీన ఫసల్వాదిలోని ఆశ్రమంలో రుద్రాక్షలతో తయారుచేసిన శివలింగాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 1.08 కోట్ల రుద్రాక్షలతో తయారుచేసిన శివలింగానికి భక్తులు అభిషేకం చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం 18 అడుగుల భస్మ శివలింగాన్ని తయారు చేసినట్లు వివరించారు. ప్రపంచంలోనే మొదటిసారిగా రుద్రాక్షలతో శివలింగాన్ని ఆశ్రమంలోనే తయారు చేసినట్లు తెలిపారు. మహాశివరాత్రికి ప్రతి సంవత్సరం ఒక్కో రకం శివలింగాన్ని తయారు చేసి భక్తులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో మహాశివరాత్రికి పాల్గొనాలని కోరారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, ప్రశాంత్ కుమార్ దారం సంజయ్ కుమార్, కృష్ణ మూర్తి, రాము, విట్టల్ దాస్, తదితరులు పాల్గొన్నారు. మహాశి వరాత్రికి ముస్తాబవుతున్న విద్యాపీఠం..సంగారెడ్డి పట్టణంలోని ఫసల్వాది శివారులో జ్యోతి రా జ్యోతి రాధిస్తూ విద్యాపీఠం లో నిత్యం 200 మంది విద్యాపీఠంలో పనిచేస్తున్నారు. రానున్న శివరాత్రి సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గత వారం రోజుల నుండి పనులు మొదలు పెట్టామని విద్యాపీఠం వ్యవస్థాపకులు తెలిపారు, గత సంవత్సరం కంటే ,ఈసారి భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున డాక్టర్, మహేశ్వర శర్మ సిద్ధాంతి, తోపాజి అనంత కిషన్, రాము, విట్టల్ దాస్ విద్యాపీఠం యొక్క పనులను చూసుకుంటున్నారు.వచ్చే భక్తుల కోసం, నీటి ఎద్దడి లేకుండా, పిల్లలు వయసు పైబడిన వారు వారికి ప్రత్యేకంగా మా యొక్క విద్యాపీఠం నుండి, ఇలాంటి ఇబ్బంది లేకుండా నేరుగా దర్శన భాగ్యం కలిగిస్తున్నామని విద్యాపీఠం వ్యవస్థాపకులు తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు భద్రతా ఏర్పాట్లు చేయాలి



- జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర్ నిధులు మంజూరు చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి
- డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్

**ఝురాసంగం ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝురాసంగం సంగమేశ్వర స్వామిని గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుంచి మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు.గత పది సంవత్సరాలనుండి బ్రహ్మాండంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ప్రతి సంవత్సరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్యు జరిగేదని ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది రివ్యూ జరగలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇంచార్జి మంత్రి,జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని భక్తులకు సౌకర్యాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలనీ, భక్తులకు ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిపనిచేయాలాన్నారు. కేతకీ బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్నిరకాలు గా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలనీ అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉత్సవాలు బ్రహ్మాండంగా జరిగేలా చూడాలని,ప్రస్తుతం ఆలయం వద్ద ఏర్పాట్లు అంతంత మాత్రమే ఉన్నాయని వాటిని పరిశీలించి ఇంకా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలనీ వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేపట్టి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే ప్రధాన రోడ్డు మార్గాలను మరమ్మతులు, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు, భారీ భద్రతను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ భక్తుల కొరకు ప్రత్యేక భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు, స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్లు, ప్రత్యేక స్నానపు గదులు, మొబైల్ టాయిలెట్స్, ఏర్పాట్లు చేసి ఆలయ పరిశుభ్రత కొరకు ప్రత్యేక సిబ్బంది ని ఏర్పాటు చేయాలనీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఏడాకులపల్లి మాజీ సర్పంచ్ మాణిక్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఆవుల రాజిరెడ్డి**



**నర్సాపూర్ ఫిబ్రవరి 20 (సిరి న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ గార్డెన్ లో నిర్వహించారు ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరైమెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే 50,000 ఉద్యోగాలు వచ్చాయని గురుకుల సంక్షేమ పాఠశాలలో కళాశాలలో మెస్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు కార్పొరేట్ హాస్టల్ తరహాలో నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. పట్టభద్రుల హక్కులను పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్-అదాలత్‌ను విజయవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**




**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ ):** వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యస్.హెచ్.ఒ లకు పలు సూచనలు చేసిన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్, మాట్లాడుతూ.. మార్చ్ 8న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్ ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న అన్ని కేసులలో ఇరు వర్గాలు రాజీ పడేలా వారికి అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పోయిన/హోల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్‌అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ కుదుర్చకోవాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**హత్నూర న్యూస్, ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** హత్నూర మండల పరిధిలోని నాగు దేవ్ పల్లి గ్రామానికి చెందిన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సునీత ఆదేశాల మేరకు లబ్దిదారులు కుమ్మరి ఆంజనేయులు తండ్రి నారాయణ రూ.39000, జోగమొల్ల సాయిలు తండ్రి లక్ష్మయ్య రూ.9500 రూపాయలు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బాయికాడి సుధాకర్,పార్టీ అధ్యక్షులు దూడి పోచయ్య, ఉప సర్పంచ్ దౌలపురం కృష్ణ,తిరుపతి సుధాకర్,దూడి ఆంజనేయులు,నిరుడు పోచయ్య, కుమ్మరి పోచెట్టి పాల్గొన్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరణ



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్)** నాగలగిద్ద మండల పరిధిలోని ఔదాపూర్ లో ఎల్లలింగ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా యల్లలింగ జాతర క్యాలెండర్ ను బీదర్ ఎంపీ సాగర్ కాంద్రే ఆవిష్కరించారు. స్థానిక ఎల్లలింగ ఆశ్రమ పీఠాధిపతి మచ్చంద్రనాథ్ మహారాజ్. ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం జరిగిన ఉత్సవాల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, బీదర్ ఎంపీ సాగర్ కంద్రే. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్, తదితరులు హాజరై ఎల్లలింగ ఆశ్రమంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మచ్చంద్రనాథ్ మహారాజ్ ఆధ్వర్యంలో బీదర్ ఎంపీ. నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# ఆరోగ్యం,పోషణ, పారిశుధ్యంపై శిక్షణ



**వెల్దుర్తి, ఫిబ్రవరి 20, సిరి న్యూస్ :**వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో గురువారం నాడు వివోఏలకు, గ్రామ సంఘం ఆఫీస్ బేరర్లకు, గ్రామ సంఘం సబ్ కమిటీ మెంబర్లకు ఆరోగ్యం, పోషణ, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, జెండర్ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి స్వయం సహాయక సంఘం ద్వితీయ సమావేశాలు నిర్వహించుకొని ఈ క్రింది అంశాలపై చర్చించుకోవాలని చెప్పడం జరిగింది. అవి ఆరోగ్యమే మహాభాగ్యం, ఆహారంతో ఆరోగ్యం, పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్ధతులు, పిల్లలు పోషణ, రక్తహీనత, 1000 రోజుల ప్రాముఖ్యత, పిల్లల పోషణకు పాటించే పద్ధతులు, చేతుల పరిశుభ్రత, సమతుల్య ఆహారం, చెత్త నివారణ పర్యావరణ పారిశుధ్యం మొదలగు అంశాలపై శిక్షణలు ఇవ్వడం జరిగింది. స్వయం సహాయక సంఘాలు ప్రతినెల ద్వితీయ సమావేశాలు నిర్వహించుకొని పై అంశాలపై అవగాహన కల్పించాలని శిక్షణలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో శంకరయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు నవనీత, కార్యదర్శి ప్రమీల, కోశాధికారి శ్యామల, ఏపీఎం శంకరయ్య, సీసీలు, వైద్య సిబ్బంది కృష్ణవేణి, లలిత, అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, వివో ఏలు, గ్రామ సంఘం ఆఫీస్ బేరర్లు, సబ్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు

## గోమారంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**శివంపేట, ఫిబ్రవరి 20 (సిరి న్యూస్ ):** శివ్వంపేట మండలంలోని గోమారం గ్రామంలో మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ అశోక్ సాదుల, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పెద్దపట్లోళ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మండలంలోని గోమారం, నవాబ్ పేట్ గ్రామాలలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రులందరు మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును అంజిరెడ్డికి వేయాలని అన్నారు. అంజిరెడ్డి ఎమ్మెల్సీగా గెలిస్తే విద్య, ఉపాధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, కుమ్మరి అనిల్, కుక్కల శ్రీకాంత్, నేమూరి బాబుగౌడ్, చాకలి నాగరాజు, పబ్బ ఓంకార్ గుప్తా, పబ్బ సాయిరాం గుప్తా, బుయ్యి వర్షిత్ గౌడ్, రోహిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రావ్ మహారాజ్‌కు భారతరత్న ఇవ్వాలి



**చౌటకూర్, ఫిబ్రవరి 21 సిరి న్యూస్ :** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని, రామ్ రావ్ మహారాజ్ కు భారతరత్న ఇవ్వాలని ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జైపాల్ నాయక్ గురువారం రవీంద్ర భారతి సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ జెడ్పీటిసి సభ్యుడు రాజు రాథోడ్ రవీందర్, గోపి, ఓడిఎఫ్ ఎస్సీ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి



**సిద్దిపేట, ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. 2024- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు .రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

## ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు ఇవ్వాలి

- ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలి
- స్వయం సహాయక సంఘాల కు రుణాలు విరివిగా మంజూరు చేయాలి
- ట్రైని కలెక్టర్ మనోజ్ ట్రైనీ కలెక్టర్ అధ్యక్షతన డిసిసి డిఎల్ఆర్సి సమావేశం




**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ( సిరి న్యూస్ :** )ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు అందజేయాలని సంగారెడ్డి జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్స్ కమిటీ (డిసిసి) డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏజీఎం దేబోజిత్ బారువా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్లను ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో, డిసెంబర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ బ్యాంకుల ద్వారా అందజేసిన వ్యవసాయ ,వ్యవసాయేతర రుణాల వివరాలు, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు, గ్రౌండింగ్ అయిన యూనిట్లు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేసిన రుణాల వివరాలు టార్గెట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ యూబీఐ రీజినల్ మేనేజర్ వికాస్ కుమార్ నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ నాబార్డ్ ఎల్డీఎం గోపాల్ రెడ్డి, సీతమ్మ జానకి రెడ్డి, పిడి ఆర్ డి ఓ జ్యోతి, పిడి మెప్మా గీత, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారిని సస్పెండ్ చేయాలి



**త్నూర, ఫిబ్రవరి 20 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని రైతులు గురువారం ఆందోళనకు దిగారు. రైతు భరోసా డబ్బులు తమ ఖాతాలో ఇప్పటి వరకు జమ కాలేదనే విషయాన్ని సదరు అధికారిని సంప్రదించి అడుగగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని వారన్నారు. రైతు భరోసా రాని రైతులు పురుగుల మందు తాగితే రైతు భరోసా నిధులు విడుదల అవుతాయని వెటకారంగా మాట్లాడుతున్నారని రైతులు ఆరోపించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే సామరస్యంగా నచ్చజెప్పాల్సిన అధికారి తమ హోదాను మరిచి రైతులను తక్కువ చేస్తూ మాట్లాడడం సరైనది కాదన్నారు. రైతులపై అనుచితంగా ప్రవర్తించిన అధికారి మహేందర్ పై సంబంధిత ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల ఆరోపణలు అవాస్తవం: ఏఈఓ మహేందర్ నాపై వచ్చిన ఆరోపణలు ఉద్దేశపూర్వకంగానే కొంత మంది రైతులు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతులపై నేనెప్పుడూ దురుసుగా ప్రవర్తించలేదు ఆయన తెలిపారు.

## పల్లె సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మల్లన్న జాతర

- భక్తిశ్రద్ధలతో పూజలు



**గుమ్మడిదల, ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** పల్లె సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా మల్లన్న జాతర జరుగుతుంది. ప్రస్తుతం మల్లన్న పటాలకు సత్తి మాసం ప్రారంభమైంది. ఈ మాసంలో శ్రీ మల్లికార్జున ఆరాధ్యమైనది శ్రేష్ఠమైనది ఈ మాసంలో మల్లన్నకు నియమ నిబంధనలతో భక్తి శ్రద్ధలతో పూజలు వ్రతాలు చేస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. చాలామంది భక్తులు ఈ మాసంలో పూజలు వ్రతాలు, బోనాలు, పట్నాలతో ఘనంగా మల్లన్నను కొలుస్తారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు.. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పల్లెల్లో సట్టి వారాలు అంటే సంక్రాంతి నుండి శివరాత్రి వరకు రోజుల్లో అత్యంత పవిత్రమైనవి కాబట్టి భక్తులు ఈ రోజుల్లో మల్లన్న దేవుని కొలుస్తారు. దీంతో కొద్దిరోజుల నుండి గుమ్మడిదల మండలంలో వివిధ గ్రామాల్లో మల్లన్న బోనాలు మల్లన్న స్వామి కళ్యాణోత్సవాలు పూజలు వ్రతాలు, ఒగ్గు కథలతో గ్రామాలలో పెద్ద ఎత్తున సందడి కనిపిస్తుంది. ముఖ్యంగా ఈ కార్యక్రమాలను ఒకప్పుడు పల్లె గ్రామాలలో ఎక్కువగా యాదవులే చేసేవారు కానీ క్రమంగా వీటిని భక్తులందరూ నిర్వహిస్తున్నారు. మల్లన్న స్వామి పూజా విధానం.. మొక్కులను మొక్కుకున్నవారు ఒకరోజు ముందే డోలు డబ్బులు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామ సమీపం నుంచి పుట్టమన్ను తెచ్చి ఇంట్లో దేవుని గదిలో గద్దెను నిర్మిస్తారు ఆ గద్దెను పెద్ద ఎత్తున పూలతో అలంకరించి మల్లన్న ప్రతిమను ఉంచి పూజలు చేస్తారు. దాని ముందు పట్నాలు వేస్తారు గద్య వద్ద ఒగ్గు పూజారులే ఈ పూజా తంతును దగ్గరుండి జరిపిస్తారు. అక్కడ గద్దె పట్నం వేస్తారు. ఇంటి వారంతా ఇది జరిగే మూడు రోజులు అత్యంత నియమనిష్టలతో ఉంటారు. మల్లన్న స్వామి కి బోనాలు నైవేద్యాలు సమర్పిస్తారు. మల్లన్న జీవిత చరిత్రను ఒగ్గు కళాకారులు కథలు చెప్తారు. పూజ అనంతరం అన్నదానం చేశారు.

ఈ సందర్భంగా బంధు వులను ఆహ్వానిస్తారు పట్నాల సందర్భంగా ఇంటికి సున్నం వేసి అందంగా పూలతో అలంకరిస్తారు సట్టి రోజుల అయ్యేం తవరకు అన్ని గ్రామాలు ఇదే సందడి కొనసాగుతుంది ఇంట్లో బంధువులు స్నేహితులతో అంతా కలకలాడుతుంది దీంతో కొద్ది రోజులు గ్రామాలలో భక్తి పారవశ్యం వెల్లివిరుస్తుంది.

# మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు



**రామయంపేట ఫిబ్రవరి 20 (సిరి న్యూస్)** : వచ్చే మార్చి నెల 18వ తేదీ న తూప్రాన్ పట్టణంలో జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి సోమయాజుల రవీంద్ర శర్మ, సహాయ ఎన్నికల అధికారులు శాస్త్రుల మధుశ్రీ శర్మ, డి.జి .శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ మేరకు ఇటీవల తూప్రాన్ పట్టణంలో జరిగిన జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికల సన్నాహక సమావేశంలో సంగం బాధ్యులందరూ కలిసి ఎన్నికల అధికారుల ను నియమించుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, నర్సాపూర్, మెదక్, తూప్రాన్ డివిజన్లకు సంబంధించిన సభ్యుల ఓటర్ లిస్ట్ ను ఆయా డివిజన్ అధ్యక్షులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అయితే ఇప్పటికే జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు పూర్తయ్యాయని, అధ్యక్షుడిగా శలాక రాజేశ్వర శర్మ ఎన్నికైనట్లు, ఎన్నికల అధికారుల ప్రకటన లాంచందనమే ఉందని ఒక పత్రికలోవచ్చిన వార్తపూర్తిగా అసత్యమని ఎన్నికల అధికారుల తో పాటుగా శలాక రాజేశ్వర శర్మప్రకటించారు.

ఈ విషయంలో జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రజాస్వామ్యబద్ధంగా జిల్లా ఎన్నికలు నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆరోజు జిల్లా సంఘంలో సభ్యత్వం ఉన్నవారు ఎవరైనా పోటీ చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో డిజి శ్రీనివాస్ శర్మ. రవీంద్ర శర్మతదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ వివాహానికి బియ్యం అందజేత

**చేగుంట, ఫిబ్రవరి 20సిరి న్యూస్:**మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని ఉల్లితిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నల్ల పధ్మ సత్యనారాయణ కూతురు శిరీష వివాహానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచనతో చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యంఅందించారు. ఈకార్యక్రమంలోమెట్టు కిషోర్, దాసరిఅంతయ, మెట్టు భూపాల్, నరేందర్ తదితరులుపాల్గొన్నారు.



# కార్మిక శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం




**శివంపేట్ఫిబ్రవరి 20(సిరిన్యూస్):** శివ్వంపేటమండలంలోనిశభాష్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుగుణ ఫుడ్స్ పరిశ్రమలో గుర్తింపు ఎన్నికల సందర్భంగా గేట్ మీటింగ్ లో యూనియన్ అధ్యక్షులు జె.మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు శ్రేయస్సే సీఐటీయూ లక్ష్యం అని చారిత్రాత్మక వేతన ఒప్పందం చేసి, పర్మినెంట్ చేసిన చరిత్ర సిఐటియుకి ఉందనిఆయనఅన్నారు. గుర్తింపుఎన్నికల్లోభారీమెజారిటీతోకార్మికవర్గం గెలిపించాలని, కార్మికవర్గాన్నికోరారు. రాబోయేకాలంలోమెరుగైనవేతన ఒప్పందంతోపాటు, కార్మిక శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి యాదగిరి,మల్లగౌడ్, భాస్కర్, కుమార్, శేఖర్, నాగరాజు, ఇంద్రేష్ రవీందర్ , రాజశేఖర్ ఇండస్ మెడికేర్ పరిశ్రమ నాయకులు తిరుపతి సుగుణ హేచరీ జనరల్ సెక్రెటరీ సాయిలు,రాజు,షబ్బీర్,పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం







**చిలిపిచెడ్ ఫిబ్రవరి 20 (సిరి న్యూస్):** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా చిలిపిచెడ్ మండలం లో ఫైజాబాద్,బండ పోతుగల్ గ్రామాలలో భారతీయ జనతాపార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి,టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని గ్రామంలో ఉన్న పట్టభద్రుల ఇంటి దగ్గరికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు, దశరథ్,సత్యం, శ్రీనివాస్,రవీందర్,సత్యనారాయణ,మరియు నగేష్. పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహులు మృతి తీరనిలోటు

## జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్



**గజ్వేల్ ఫిబ్రవరి20 (సిరి న్యూస్):** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కు చెందిన కంకులు అమ్ముకునే కార్మికుడు బెదరమైన లక్ష్మీ నర్సింలు అకాల మరణం కార్మిక వర్గానికి తీరని లోటని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి కంకుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఏఐటీయూసీ కార్మిక సంఘం వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగ ఉంటదని హామీ ఇవ్వడం జరిగింది.పరామర్శించిన వారిలో కంకుల కార్మికులు రొట్టెలమల్లేశం, శంకరయ్య, శ్రీకాంత్, పూదరి మల్లేశం తదితరులు ఉన్నారు.

# సైబర్ నెరగాళ్ల వలలో చిక్కిన వ్యక్తి

## రూ.67,400 పోగొట్టుకున్న బాధితుడు..

**రామాయంపేట ఫిబ్రవరి 20(సిరి న్యూస్)** రామాయంపేట పట్టణానికి చెందిన దోమకొండ రాములు అనే వ్యక్తి ఆన్ లైన్ లో సానిటరీ వస్తువులు తక్కువ ధరకు వస్తున్నాయని సైబర్ నెరగాళ్లు చెప్పిన మాటలు నమ్మి 67,400 రూపాయలు మోసపోవడం జరిగిందని బాధితుడు సైబర్ సెల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ విషయమై పోలీసులు ఆన్ లైన్ ద్వారా ఎలాంటి వస్తువులు అయినా కొనడానికి ఆర్డర్ చేసి తక్కువ ధరకే వస్తున్నాయని కొనుగోలు చేసి సైబర్ నేరగాళ్ల బారిన పడే అవకాశం ఉందని అలాంటి వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని పోలీసులు తెలిపారు.

# భార్యపై అనుమానంతో గొడ్డలితో నరికి చంపిన భర్త

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** భార్యపై అనుమానంతో గొడ్డలితో నరికి భర్త చంపాడు. ఈ ఘటన తుర్కవడగం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..దిగుల్వాడి గ్రామానికి చెందిన చంద్రమ్మ(45) తుర్కవడగం గ్రామానికి చెందిన గుండప్పతో 30ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. గుండప్పకు ఎప్పటినుంచో భార్యపై అనుమానం. బుధవారం మద్యం మత్తులో ఇరువురి మధ్య గొడవ జరిగింది. తీవ్రంగా మారడంతో ఇంటిలో ఉన్న గొడ్డలితో తలపై మోదాడు. పక్కనే ఉన్న బండరాయితో కాళ్లపై విసిరాడు. దీంతో తల పగిలి కాళ్లు విరిగి చంద్రమ్మ మృతిచెందింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రసన్న హరికృష్ణకు ఓయూ జెఏసి పూర్తి మద్దతు




**మెదక్ టౌన్/ చేగుంట , ఫిబ్రవరి 20 (సిరి న్యూస్):** మెదక్ జిల్లాలో నిర్వహించిన ఓయూ జేఏసీ మీడియా సమావేశంలో ఓయూ జేఏసీ కన్వీనర్ బొమ్మకంటి సత్యపాల్, నాయకులు,సాయి, వంశీకృష్ణ మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు మద్దతిస్తున్న అభ్యర్థులు ఆధిపత్య అగ్రవర్ణాలు కావడం కొన్ని దశాబ్దాలుగా ఒకే ఆధిపత్య కులం పోటీ చేస్తూ, గెలుస్తూ వారికున్న రాజకీయ ఆర్థిక సామాజిక ఆధిపత్యంతో అత్యంత ఎక్కువ జనాభా కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రాతినిధ్యం లేకుండా చేయడం చూస్తున్నామన్నారు. ఇకనైనా మేల్కొని ఈ వర్గాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా.ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత(1) ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి నాయకులు అనిల్ ప్రజాపతి, కోడూరు రఘు,రాజు ముదిరాజ్పాల్గొన్నారు.

# యాసంగి పంటలకు అందుబాటులో ఎరువులు



- 10478మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ
- ప్రతి గ్రామంలో డిజిటల్ సర్వే "సిరి"తో వ్యవసాయ అధికారి రాజ నారాయణ

**రామాయంపేట, ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** యాసంగి పంటలకు రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయి. వాటిని సకాలంలో పిఏసిఎస్‌ల, దుకాణాల ద్వారా అందజేస్తాం. మండల వ్యాప్తంగా 10478 మంది రైతులకు దాదాపు 6.89కోట్ల రూపాయలు రైతు భరోసా పైకం జమ చేయబడింది. రుణమాఫీలో భాగంగా నాలుగు విడతల్లో మండలంలో 4891మంది రైతులకు రుణమాఫీ చేసామని **రామాయంపేట మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణ**తో 'సిరి' ప్రతినిధి ఇంటర్వ్యూలో తెలిపారు.

**సిరి: రైతు భరోసా ఎంతమందికి ఇచ్చారు?**

**అధికారి:** ఇప్పటి వరకు 10478 మంది రైతులకు సుమారుగా రూ.6,89,96,289 డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

**సిరి: మండలంలో ఎంత మంది రైతులకు రుణమాఫీ అయింది?**

**అధికారి:** రుణమాఫీలో భాగంగా నాలుగు విడతల్లో 4891 మంది రైతులకు రూ. 37.62 కోట్ల రుణమాఫీ జరిగింది.

**సిరి: డిజిటల్ క్రాఫ్ సర్వే ఏ గ్రామాల్లో జరుగుతుంది?**

**అధికారి:** పంటల నమోదు కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా రైతులు వేసిన పంట వివరాలను సర్వే నంబర్ వారీగా విస్తీర్ణాని వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేయడం జరుగుతుంది. రామాయంపేట, కాట్రియాల, దొంగలధర్మారం, అక్కన్నపేట గ్రామాల్లో ప్రతి గ్రామంలో 2000 ఎకరాలను ఈ డిజిటల్ క్రాఫ్ విధానం ద్వారా నమోదు చేయడం జరుగుతుంది.


**సిరి: యాసంగి పంటలకు సంబంధించిన ఎరువుల లభ్యత ఏ విధంగా ఉంది.?**

**అధికారి:** ఈ యాసంగి సీజన్ కు సంబంధించినటువంటి అన్ని రకాల ఎరువులను ప్రణాళిక ప్రకారం ప్రాథమిక సహకార సంఘం కేంద్రాల ద్వారా ప్రైవేటు ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు తగినంత ఎరువుల పరిమాణం అందుబాటు లో ఉంది.

**సిరి: ప్రస్తుత తరుణంలో వరి పంట సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించండి.?**

**అధికారి:** ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశలో ఉంది చిరు పొట్ట ప్రారంభ దశలో కాండం తొలుచు పురుగు ఉధృతి నివారణ కోసం కార్టఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాల్సి ఉంటుంది , అగ్గి తెగులు నివారణ కోసం ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాల్సి ఉంటుంది.

# రామకోటి రామరాజుకు ఘన సన్మానం



**గజ్వేల్, ఫిబ్రవరి 20(సిరి న్యూస్):** శ్రీరామకోటి రామరాజు సేవలు అభినందనీయమని వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. గురువారం రోజు సిద్దిపేట జిల్లా గజ్వేల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాల యం వ్యవస్థాపక అధ్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం చేశారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో ఈ నెల 23 వ తేదీ ఆదివా రం రోజున నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిం దిగా రామకోటి రామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేయ డం జరిగిందన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటానమీ వ్యవస్థ అమలు వర్క్‌షాప్




**గజ్వేల్, ఫిబ్రవరి 20(సిరి న్యూస్) :** గజ్వేల్ లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజు కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి(ఆటనామస్)వ్యవస్థ అమలు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాల సుదర్శనం హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్వయం ప్రతిపత్తి (అటానామస్) వ్యవస్థ విధి విధానాలు, కార్యాచరణ, కొత్త కోర్సుల రూపకల్పన, సిలబస్ రూ పకల్పన, ఎగ్జామినేషన్ సిస్టం విధివిధానాలను కళాశాల అధ్యాపకులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు, ఐక్యూఏసి, ఆటానమీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డా. కెప్టెన్ భవాని, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ డా. మహేందర్ రెడ్డి, డా. అలివేలు, డా. మహేందర్, డా. రామచంద్రం, డా. విజయ్ భాస్కర్ రెడ్డి, డా.వెంకటేశ్వర్లు, డా. కవిత, లక్ష్మి నరసయ్య, డా. అమల దేవి, మార్కండేయ, జ్యోతి, నరేష్, లావణ్య, శివ, శ్రీధర్, వెంకట రమణ, చాంద్, సాయి రమేష్, జబ్బర్, ఖలీల్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# చెరువు ఎండిపోవడంతో చేపలను వేటాడుతున్న కొంగలు



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 (సిరి న్యూస్)** వేసవికాలం ప్రారంభంలోనే చెరువుల్లో నీరు అడుగంటడంతో చేపల కోసం కొంగలు వేట మొదలుపెట్టాయి. నీరు ఉంటే బతుకుదామని చేపల ఆశ..నీరు ఎండితే చేపలను తిందామన్న కొంగల ఆశ.. ఏదిఏమైనా ప్రకృతి మాత్రం కొంగలకే సహకరిస్తున్నట్టు అనిపిస్తుంది. భూగర్భ జలాలు అడుగంటడంతో మార్చిలో ఎండిపోయే చెరువులు ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండు ముఖం పట్టాయి. దీంతో రైతుల పొలాల వద్ద ఉన్న బోర్లు కూడా గ్యాప్ ఇస్తున్నాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# శ్రీ కృష్ణానంద సరస్వతి ఆశ్రమంలో సామూహిక రుద్రాభిషేకాలు



**గుమ్మడిదల, ఫిబ్రవరి 20 సిరి న్యూస్:** మండల కేంద్రమైన గుమ్మడిదలలోని శ్రీ కృష్ణానంద సరస్వతి ఆశ్రమంలో గురువారం నాడు సామూహిక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ మాత్రే నమః జపంనుఉచ్చరించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి మాట్లాడుతూ దైవ దర్శనంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు.

# సఫాయి కార్మికుల వేతనాలు చెల్లించాలి

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలమణి



**రామాయ ంపేట , ఫిబ్రవరి 20(సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపాలిటీలో సఫాయి కార్మికులకు గత ఏడు నెలలుగా కనీసం ఇంక్రిమెంట్, పరిశుభ్రత వస్తువులైన నూనె, సబ్బులు కూడా అధికారులు అందించడం లేదని నెల రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా చైర్మన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తామని సిఐటియు నాయకురాలు బాలమణి హెచ్చరించారు. మురికిలో ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సఫాయి కార్మికులపై ప్రభుత్వ విధానాలు అధికారుల విధానాలు దారుణంగా ఉన్నాయని ఆమె అన్నారు. ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా జీవితం గడుపుతారని ఆమె ప్రశ్నించారు గత కార్యవర్గం చైర్మన్ ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ కూడా సఫాయి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు వెంటనే దిగిరాకుంటే సమ్మె నిరవధికంగా పనులు ఆపేస్తారని ఆమె హెచ్చరించారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ కు తిరుమల లడ్డు అందజేత



**చౌటకూర్, ఫిబ్రవరి 21 సిరి న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను చౌటకూర్ మండల చక్రియాల గ్రామ మాజీ సర్పంచ్ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నేత అందోలు కృష్ణ బంజారాహిల్స్ లో గల మంత్రి దామోదర నివాసానికి గురువారం వెళ్లారు.మంత్రికి దామోదర్ రాజనర్సింహకు అందజేశారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కు కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటుగా చక్రియాల గ్రామ అభివృద్ధి మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. మంత్రిని కలిసిన వారిలో చంచల్ పేట కృష్ణ విష్ణు గౌడ్, తదితరులు ఉన్నారు.